WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

9-2-2025



## నమ్మకానికి చిరునామా లలితా జువెల్లరీ

- ఖమ్మంలో లలితా జువెల్లరీ 60వ బ్రాంచ్ గ్రాండ్ ఓపెనింగ్
- తయారీధరకే నగలు - వినియోగదారులకు లాభం
- దక్షిణాదిలో విస్తరిస్తున్న లలితా బ్రాండ్
- తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ

08





## భద్రాద్రిలో భక్తి గంగ

- భీష్మ ఏకాదశి సందర్భంగా విశేష పారాయణం
- ఒకే వేదికపై 10 వేల మందితో విష్ణు సహస్రనామ పారాయణం
- సమతా సందేశంతో చిన్న జీయర్ స్వామి అద్భుతమైన విభవం
- వేద ఘోష, భక్తి రాగాలతో భద్రాచలం పుణ్యమయం

02



# ఖమ్మం మిర్చికి కొత్త మార్గం

### బంగ్లాదేశ్ ఎగుమతులకు గ్రీన్ సిగ్నల్

- ధరల పతనంతో రైతుల ఆందోళన
- చైనా వెనుకంజ - మార్కెట్‌పై ప్రభావం
- నిండిన కోల్డ్ స్టోరేజీలు - నిల్వల కష్టాలు
- వ్యాపారుల వ్యూహం - రైతులకు గిట్టుబాటా రానుందా?



ఖమ్మం, మహా

రైతుల శ్రమకు గిట్టుబాటు ధర రావాలంటే మార్కెట్ స్థిరంగా ఉండాలి. కానీ ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిర్చి ధరలు రైతులను తీవ్ర నిరాశలోకి నెట్టాయి. గతేడాది కంటే అధికంగా పెట్టుబడి పెట్టి, అధిక దిగుబడి సాధించినప్పటికీ, మార్కెట్ ధరలు భారీగా పడిపోవడం రైతులకు ఎదురు దెబ్బగా మారింది. చైనా మిర్చి దిగుమతులను తగ్గించుకోవడంతో ఖమ్మం మార్కెట్ గందరగోళంలో పడింది. అయితే, బంగ్లాదేశ్ వ్యాపారులతో ఖమ్మం వ్యాపారులు ఒప్పందాలు కుదుర్చుకోవడం కొంతమేరకు ఊరటనిచ్చినా, రైతులకు వాస్తవంగా ఎంత మేరకు లాభం దక్కుతుందనేది ప్రశ్నగానే ఉంది.

05

## గ్రామస్తుల ఆగ్రహానికి బలైన రేషన్ డీలర్

- బియ్యం అక్రమ పంపిణీపై నిరసనతో తాళం వేసిన ప్రజలు
- సివిల్ సప్లై విభాగం విచారణలో అక్రమాలు బహిర్గతం
- రేషన్ షాపుల్లో భారీ స్టాక్ లోపాలు బయటపడిన వివాదం
- డీలర్ పై కేసులు నమోదు - తాత్కాలికంగా కొత్త బాధ్యతలు

09



FOLLOW: @ANNTELUGU
9-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రిలో భక్తి గంగ

## భీష్మ ఏకాదశి సందర్భంగా విశేష పారాయణం

ఒకే వేదికపై 10 వేల మందితో విష్ణు సహస్రనామ పారాయణం

సమతా సందేశంతో చిన్న జీయర్ స్వామి అద్భుతమైన విభవం

వేద ఘోష, భక్తి రాగాలతో భద్రాచలం పుణ్యమయం





**భద్రాచలం, ఫిబ్రవరి 8, మహా:** భద్రాచలం పుణ్యక్షేత్రం భక్తి గంగలా మారింది. భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో భద్రాచలంలో విరాట్ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పారాయణంలో 10 వేల మందికిపైగా భక్తులు పాల్గొని భద్రాద్రి శ్రీరాముని సన్నిధిలో పరమ పవిత్రమైన సంకీర్తన ఘోషతో ప్రదేశాన్ని భక్తిరసమయం చేశారు.

### సమతా సందేశంతో మహా యజ్ఞం

దేశవ్యాప్తంగా సమతా సందేశాన్ని వ్యాపింపజేయాలనే లక్ష్యంతో చిన్న జీయర్ స్వామి ఈ కార్యాన్ని 12 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. ఈసారి భద్రాచలం వేదికగా జరిగిన ఈ మహా పారాయణానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలనుంచీ కూడా భక్తులు తరలివచ్చారు. భక్తి పారాయణంతో భద్రాచలం రామాలయం పరిసరాలు వేద ఘోషతో మారుమోగాయి.

### భద్రాద్రి రామయ్య దివ్య దర్శనం

ఈ మహా పర్వాన్ని పురస్కరించుకొని స్వామివారి దర్శనార్థం వేలాది మంది భక్తులు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకున్నారు. ఉదయం భద్రాచల రామయ్యను దర్శించుకున్న అనంతరం, భక్తులకు తీర్థ గోష్టి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రత్యేకంగా భక్తులకు సందేశమిచ్చారు.

### శోభాయాత్రతో ఆధ్యాత్మిక మహోత్సవం

ఈ మహా కార్యక్రమానికి ముందు, శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మఠం నుండి శ్రీ సీతారాముల సమేతంగా వేలాది మంది భక్తులతో శోభాయాత్రగా ఊరేగింపు జరిగింది. మేళతాళాలు, మంగళ వాయుధ్యాలు, భక్తుల కోలాటాలు భద్రాచల వీధుల్లో అద్భుత దృశ్యంగా అలరించాయి. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పారాయణం నిర్వహించగా, భక్తజనం అంతా ఆధ్యాత్మిక మాధుర్యంలో మునిగిపోయారు.

### భద్రాద్రి ఆధ్యాత్మిక శోభ అమరందం

**భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని జరిగిన ఈ విరాట్ పారాయణం భక్తుల్లో అపారమైన భక్తిభావాన్ని రేకెత్తించింది. భద్రాద్రి నదీ తీరంపై భక్తుల వేడుకలు ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలిచాయి. చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు, తమ జీవితాల్లో సత్కార్యాల సాధనకు ఈ పరాయణం ద్వారా నూతనోత్సాహం పొందామని తెలిపారు.**

## అక్రమ రవాణా రహిత గ్రామాల నిర్మాణానికి పిలుపు

**నెలకొండపల్లి, ఫిబ్రవరి 8 , మహా:** మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమిష్టి కృషి అవసరమని మై ఛాయిసెస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి పేర్కొన్నారు. స్థానిక రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సురక్షిత గ్రామ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అక్రమ రవాణా నివారణ కోసం ఉమెన్ సేఫ్టీ వింగ్, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంతో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా కుదరకుండా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది బలవంతపు వెట్టిచాకిరి, వ్యభిచార నెట్టివేత, అవయవాల అక్రమ విక్రయం వంటి దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

## త్వరలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**కూసుమంచి, ఫిబ్రవరి 8 మహా:** పాలేరు నియోజకవర్గ స్థాయి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను త్వరలో జరుపనున్నట్లు మాజీ ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. శుక్రవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన బంజారా నాయకులు మంత్రి క్యాంప్ ఆఫీసులో కలిసి ఈనెల 15 లేదా 16వ తేదీన జరగబోయే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది నియోజకవర్గం లో మున్సిపాలిటీ, నాలుగు మండలాల నుంచి విచ్చేసిన బంజారా నాయకులు కూర్చొని జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ అందరి సలహాలు సూచనలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయి బంజారా నాయకులు, పలు ఉద్యోగ సంఘాలు పాల్గొనడం జరిగింది.

## ఢిల్లీలో బిజెపి విజయంపై సంబరాలు



**కూసుమంచి, ఫిబ్రవరి 8, మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మోడీ నేతృత్వంలో లో ఘన విజయం సాధించిన సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలో జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణా రాష్ట్రం లోని జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్లు సాధిస్తుంది అని అదేవిధంగా తర్వాత జరగబోవు తెలంగాణా శాసనసభ ఎన్నికలలో కూడా బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్త చేయడం జరిగినది.

## మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల సంబరాలు



**బోనకల్, ఫిబ్రవరి 8, మహా:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీజేపీ శ్రేణులు ఢిల్లీలో గెలుపుతో భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శనివారం ఖమ్మం ప్రధాన కూడలి వద్ద బీజేపీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ ఆద్వర్యంలో మధిర అసెంబ్లీ ఇంచార్జ్ ఏలూరు నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆప్ ప్రభుత్వాన్నికీ గుణపాఠం చెప్పటం ఢిల్లీ గడ్డపై ఢిల్లీ గడ్డపై కాకుండా ఇండియా గేట్ పైన పెట్టారు కాషాయ జెండా ఎగరడం సంబరంగా ఉందని శ్రేణులు అంటున్నారు.

## యలమందల జగదీష్‌కు యువత ఘన సన్మానం



**ఖమ్మం అర్బన్ , ఫిబ్రవరి 8, మహా:** ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యల మందల జగదీష్‌ను కైకొండయిగూడెం ఘనంగా సన్మానించింది. శాలు వాలు అందించి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ గ్రామంలో సంబరాలు నిర్వహించారు. జగదీష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘం, కైకొండయిగూడెం యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం పట్టణంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువకులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు కై పోరాటం



కారేపల్లి, ఫిబ్రవరి 8, మహా, అధికారం కోసం ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఎన్డీ కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాశ్ తెలిపారు. కాంగ్రెస్ హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదిన హైదరాబాద్ లో జరుగు మహాప్రదర్శన జయప్రదంకోసం శనివారం పేరుపల్లి, జమాళ్లపల్లి గ్రామాల్లో పంట చేలలో పని చేస్తున్న కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అలెం చంద్రయ్య, బుర్ర కోటమ్మ, సుగుణ, పద్మ, లక్ష్మి, సరోజ పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ముగింపు




**కొత్తగూడెం, ఫిబ్రవరి 8 , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు రోజులుగా కొనసాగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ – 2025 ఘనంగా ముగిసింది. జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ వేదికగా నిర్వహించిన ముగింపు వేడుకల్లో పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 100 మీటర్ల పరుగు, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్‌లను తిలకించి, క్రీడాకారులను అభినందించారు. క్రీడా పోటీలలో పోలీసు సిబ్బంది చూపిన ఉత్సాహం, పోరాట పటిమ తనను ఆశ్చర్యపరిచిందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది క్రీడలలో చురుగ్గా పాల్గొనడం ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు. విజయం, ఓటమి సహజమని, క్రీడల్లోనే కాదు, జీవితంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.

FOLLOW: @ANNTELUGU
9-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# పెరుగుతున్న ఎన్నికల హీట్!

## స్థానిక ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

| పోలింగ్ కేంద్రాల ఖరారు | అధికారులకు శిక్షణపై ప్రత్యేక దృష్టి | ఉచిత గుర్తులకు భారీ స్పందన | స్వతంత్ర అభ్యర్థుల ఉత్సాహం |
|---|---|---|---|

**ఖమ్మం - మహా:** పంచాయితీ ఎన్నికల ప్రక్రియ జోరందుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలను వేగంగా అమలు చేస్తోంది. పోలింగ్ కేంద్రాల ఖరారు, రిటర్నింగ్ అధికారులకు శిక్షణ, ఉచిత గుర్తుల కేటాయింపు వంటి కీలక అంశాలపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది.

### ఉచిత గుర్తులకు భారీ స్పందన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు 30 ఉచిత గుర్తులను కేటాయించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఈ జాబితాలో ఎయిర్ కండిషనర్, ఆపిల్, పండ్ల బుట్ట, ఫుట్‌బాల్ ఆటగాడు, చపాతీ రోలర్, కెమెరా, కోటు, బైనాక్యులర్స్, బెల్ట్ వంటి గుర్తులు ఉన్నాయి. స్వతంత్ర అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలో అధికంగా పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక గుర్తుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు

ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, ఈ నెల 12న రిటర్నింగ్ అధికారులకు, 15న పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నియమ నిబంధనల అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తున్నారు.

### పోలింగ్ కేంద్రాల ఖరారు - తుది జాబితా 15న

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఈ నెల 15న విడుదల చేయనున్నారు. జిల్లాలోని మండల స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల ప్రామాణికతను పరిశీలిస్తున్నారు. భద్రత, సౌకర్యాల దృష్ట్యా ఖచ్చితమైన చర్యలు చేపట్టనున్నారు.

### రాజకీయ పార్టీల వ్యూహాలు హెూరాహెూరీ పోటీ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమయ్యాయి. అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు సిద్ధం చేశారు. గ్రామస్థాయిలో పోలింగ్ ప్రభావం చూపే అంశాలను విశ్లేషిస్తూ పార్టీలు ప్రచార రణనీతులను రూపొందిస్తున్నాయి. ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతుండటంతో రాజకీయ రంగం ఉత్కంఠభరితంగా మారింది. ఎన్నికల సమయంలో గండాలు లేకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు. ప్రలోభాల నివారణ, అక్రమ చర్యల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ఎక్కడా అశాంతి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

### ఎన్నికల ప్రక్రియ పటిష్ఠం - ఎన్నికల సంఘం నిశిత నిఘా

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు చోటుచేసుకోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ ఉత్సాహం, ప్రచార పోటీలు మరింత పెరుగుతున్నాయి. పంచాయతీ స్థాయిలో జరిగే ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైనవి. ప్రజలు తగిన నిర్ణయాలు తీసుకుని, ఉత్తమ నాయకత్వాన్ని ఎంచుకునేలా సమగ్ర అవగాహన కలిగి ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### ఉమ్మడి ఖమ్మం

ఖమ్మం జిల్లాలో **589** గ్రామపంచాయతీలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో **481** గ్రామపంచాయతీ
ఖమ్మం జిల్లాలో వార్డులు **5,389**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వార్డులు **4,314**
ఖమ్మం జిల్లాలో ఓటర్ల సంఖ్య **8,52,879**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓటర్ల సంఖ్య **6,23,947**

### ఖమ్మం

పురుష ఓటర్లు **4,13,048**
మహిళా ఓటర్లు **4,39,808**

### భద్రాద్రి కొత్తగూడెం

పురుష ఓటర్లు **3,04,264**
మహిళా ఓటర్లు **3,19,660**
థర్డ్ జెండర్స్ ఉమ్మడి జిల్లాలో **46**
ఖమ్మం జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు **288**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు **236**



## వేసవిలో నీటి ఎద్దడి రాకుండ చర్యలు



**కూసుమంచి, మహా:** ఈవేసవి సీజన్‌లో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ ఈఈ పుష్పలత అన్నారు. శనివారం కూసుమంచి మం డలంలో నేలపట్ల, నాయకన్ గూడెం, కూసుమంచి గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నీళ్ళు ప్రతి ఇంటికి వస్తున్నాయా లేదా అని ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని,నీరు రాకపోతే ప్రత్యామ్నా ఏర్పాట్లు చేస్తామన్నా రు. ఆయా గ్రామాలలో మరమ్మత్తులకు గురైన బోర్లను రిపేరు చేయించి నిరంతరం తాగునీరు వచ్చే విధంగా చూస్తామన్నా రు. ఈకార్యక్రమంలో ఏఈ రంజిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతిపత్రం



**ఖమ్మం సిటి, మహా :** ఖమ్మం అసెంబ్లీ ప్రజా సమస్యలపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయిన సీపీఎం నేతలు వినతిపత్రం అందజేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ నేతృత్వంలో ఎం ఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్ కె మీరా సాహిబ్, భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనివాసరావు, బత్తుల ఉపేంద్ర, ఎస్ కె నాగులు మీరా, పి నాగసులోచన మంత్రి క్యాంపు కార్యాలయంలో సమస్యలను వివరించారు. అర్హులైన పేదలకు వెంటనే ఇంటి స్థలాలు, ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని, పెన్షన్‌లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు విస్తరించడంతో పాటు, నూతన బస్టాండ్, ట్రాఫిక్ సిగ్నల్లు, వన్-వే ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి తుమ్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## దయాకర్ రెడ్డికి శుభలేఖ ఇస్తున్న శ్రీనివాస్




**కారేపల్లి, ఫిబ్రవరి 8, మహా:** కారేపల్లి మండలం మన తెలంగాణ విలేకరి కొత్తూరి శ్రీనివాస్ రాధ దంపతుల ఏకైక పుత్రిక లావణ్య లహరి వివాహం, వరంగల్ జిల్లా పంతినికి చెందిన చిదర భాస్కర్ పద్మ దంపతుల ప్రధమ పుత్రుడు రాకేష్ తో ఈనెల 13న ఖమ్మం జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరగనుంది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంత్రిని వివాహానికి రావాలని ఆహ్వానిస్తూ కొత్తూరి శ్రీనివాస్ శనివారం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి కి వివాహ శుభలేఖను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ డైరెక్టర్లు కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, మాదారం మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ నాయక్, బయ్యారం ఎస్ ఆర్ యూత్ సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ మెరుగుదలకు కృషి చేస్తాను



**ఖమ్మం సిటి , ఫిబ్రవరి 8, మహా:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తానని వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ ప్రకటించారు. ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనంతట తాను ముందుకొచ్చానని స్పష్టం చేశారు.




# ఈసారి ముందే ఎండలు!

### జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**మణుగూరులో వేడి ప్రభావం**

**ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి**

**ఖమ్మం - మహా:** ఈసారి ఎండలు ముందుగానే మండిపోతున్నాయి. గత నాలుగు రోజుల నుంచి ప్రజలు ఊహించని విధంగా భానుడు తన ప్రతాపాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నాడు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగా వేసవి ఫిబ్రవరి నెలాఖరులో తక్కువ ఉష్ణోగ్రతలతో ప్రారంభమై, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తీవ్రంగా ఉంటుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే భగభగమంటూ ఎండలు మండిపోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గత సంవత్సరం ఇదే రోజున నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత 33లీ%జ% నుంచి 35లీ%జ% వరకు ఉండగా, ఈ ఏడాది 35లీ%జ% దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఈ ఉష్ణోగ్రత 48లీ%జ% దాటే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ ఉష్ణోగ్రత పెరుగుదలకు ప్రధాన కారణాలు గ్లోబల్ వార్మింగ్, అరణ్యాల నాశనం, నగరీకరణ, బొగ్గు గనుల ఉద్గారాల కారణంగా భూమిపై వేడి నిల్వ ఉండటం, భూగర్భ తాపన పెరగడం అనే అంశాలు చెప్పవచ్చు. గత కొన్నేళ్లుగా వేసవి తీవ్రత గణనీయంగా పెరుగుతుండటాన్ని పర్యావరణ నిపుణులు ఆందోళనగా భావిస్తున్నారు. మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు గనులు ఉన్న కారణంగా భూగర్భ వేడి ఎండ వేడితో కలిసిపోవడం వల్ల సాధారణ ఉష్ణోగ్రత కంటే 2లీ%జ% నుంచి 3లీ%జ% అధికంగా నమోదవుతోంది.

వాతావరణ మార్పుల ప్రభావం ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూలతను చూపుతోంది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, అలసట, తలనొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా గనుల కార్మికులు, వ్యవసాయ కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు అధిక వేడిని తట్టుకోలేక అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాదికీ వేసవి కాలంలో ఎండ ప్రభావం తీవ్రంగా ఉంటే, మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

వ్యవసాయరంగంపై ఈ వేడి తీవ్రమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. నీటి వనరులు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం, కాలువలు, చెరువులు నీరు కోల్పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. భద్రాచలం పరిసరాల్లో గోదావరి నీటి మట్టం తగ్గిపోతే, సాగునీటి కొరత మరింత తీవ్రంగా ఉంటుంది. రైతులు ముందస్తుగా భూగర్భ జలాలను సంరక్షించే చర్యలు చేపట్టాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

### బొగ్గు కార్మికులకు కష్టాలు

కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాల్లో బొగ్గు గనుల కార్మికులు ఈ వేసవిలో మరింత కష్టాలను ఎదుర్కొనే అవకాశముంది. భూమిలోపల పనిచేసే వారికి తగిన గాలీవ్యవస్థ లేకపోవడంతో, అధిక వేడిని తట్టుకోవడం కష్టమవుతుంది. వర్షపు నీరు సమృద్ధిగా అందుబాటులో లేకపోవడం, రోజువారీ తేమ స్థాయిలు తగ్గిపోవడం వల్ల వారు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొనవచ్చు.

### ప్రభుత్వం చర్యలను చేపట్టాలి

ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేసవి వేడికి అనుగుణంగా ప్రత్యేక వైద్య సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేయాలి. శీతలీకరణ కేంద్రాలు, నీటి పంపిణీ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. సింగరేణి సంస్థ తన కార్మికులకు తగిన రక్షణ చర్యలు తీసుకునేలా కఠిన నిబంధనలు అమలు చేయాలి.



## ధరల పెరుగుదలపై రైతుల ఆశలు

బంగ్లాదేశ్ ఎగుమతుల ద్వారా ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. కానీ వ్యాపారులు ఈ ధరలను రైతులకు అందించాలనే చిత్తశుద్ధి కలిగి ఉన్నారా? లేక తక్కువ ధరలకు కొనుగోలు చేసి అధిక లాభాలు పొందాలని చూస్తున్నారా? అన్నది వేచి చూడాల్సిన విషయమే.

# ఖమ్మం మిర్చికి కొత్త మార్గం

## బంగ్లాదేశ్ ఎగుమతులకు గ్రీన్ సిగ్నల్

**ధరల పతనంతో రైతుల ఆందోళన** | **చైనా వెనుకంజ - మార్కెట్‌పై ప్రభావం** | **నిండిన కోల్డ్ స్టోరేజీలు - నిల్వల కష్టాలు** | **రైతులకు గిట్టుబాటా రానుందా?**

**ఖమ్మం -మహా:** రైతుల శ్రమకు గిట్టుబాటు ధర రావాలంటే మార్కెట్ స్థిరంగా ఉండాలి. కానీ ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిర్చి ధరలు రైతులను తీవ్ర నిరాశలోకి నెట్టాయి. గతేడాది కంటే అధికంగా పెట్టుబడి పెట్టి, అధిక దిగుబడి సాధించినప్పటికీ, మార్కెట్ ధరలు భారీగా పడిపోవడం రైతులకు ఎదురుదెబ్బగా మారింది. చైనా మిర్చి దిగుమతులను తగ్గించుకోవడంతో ఖమ్మం మార్కెట్ గందరగోళంలో పడింది. అయితే, బంగ్లాదేశ్ వ్యాపారులతో ఖమ్మం వ్యాపారులు ఒప్పందాలు కుదుర్చుకోవడం కొంతమేరకు ఊరటనిచ్చినా, రైతులకు వాస్తవంగా ఎంత మేరకు లాభం దక్కుతుందనేది ప్రశ్నగానే ఉంది.

### 3.5 లక్షల ఎకరాల్లో సాగు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3,50,000 ఎకరాల్లో మిర్చి సాగు జరిగింది. గతేడాదితో పోలిస్తే రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టారు. ఒక ఎకరానికి రూ. 2-3 లక్షల వరకు ఖర్చు పెట్టి, 25-30 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. పంట బాగా పండినప్పటికీ, ధరలు అనూహ్యంగా పడిపోవడంతో రైతులకు పెట్టుబడికి తిరిగి రావడం కష్టంగా మారింది. గత ఏడాది క్వింటాకు రూ. 25,000 వరకు ధర ఉండగా, ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 13,000 మాత్రమే పలుకుతోంది.

### చైనా వెనుకంజ

ఇప్పటివరకు ఖమ్మం మిర్చి మార్కెట్ ప్రధానంగా చైనా దేశంపై ఆధారపడేది. అక్కడి నుంచి భారీగా కొనుగోలు జరిగేది. కానీ ఈసారి చైనా తమ దేశం లోనే మిర్చి ఉత్పత్తిని పెంచడంతో, దిగుమతులు తగ్గించుకుంది. ఈ ప్రభావంతో ఖమ్మం మార్కెట్‌లో డిమాండ్ తగ్గి, ధరలు కుదేలయ్యాయి.

### బంగ్లాదేశ్ ఎగుమతులు

చైనా వెనుకంజ వేసిన నేపథ్యంలో, ఖమ్మం వ్యాపారులు బంగ్లాదేశ్ వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బంగ్లాదేశ్‌లో మిర్చికి డిమాండ్ ఉండటంతో, అక్కడికి ఎగుమతులు ప్రారంభమయ్యాయి. కానీ ఈ ఎగుమతుల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందా? లేక వ్యాపారులే అధిక లాభాలు పొందుతారా? అన్నది ఇంకా స్పష్టత రావాల్సిన అంశమే.

### ఖమ్మం మార్కెట్‌కు వస్తున్న మిర్చి

ఖమ్మం మార్కెట్‌కు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ గ్రామీణ జిల్లాల నుంచి మిర్చి వస్తోంది. అయితే, మార్కెట్‌లో తక్కువ ధర పలకడంతో రైతులు తమ మిర్చిని అమ్మకానికి ఆసక్తి చూపడం లేదు. కానీ జిల్లా వ్యాప్తంగా ఉన్న కోల్డ్ స్టోరేజీలు ఇప్పటికే నిండిపోవడంతో, నిల్వల కోసం రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

### ఖమ్మం మిర్చి భవిష్యత్తు

రైతుల సమస్యలు పరిష్కరించ డానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎగుమతులను ప్రోత్సహించడంతో పాటు, మార్కెట్‌లో ధరల స్థిరత్వాన్ని తీసుకురావడంపై కృషి చేయాలి. ఖమ్మం మిర్చి మార్కెట్ మళ్లీ బలపడాలంటే, ప్రభుత్వం, వ్యాపారులు, రైతుల మధ్య సమన్వయం అవసరం.

## ఘనంగా జూపల్లి పుట్టినరోజు



**కారేపల్లి, ఫిబ్రవరి 8 ,మహా:** తెలంగాణ ఉద్యమకారుడు విద్యార్థి విభాగం వైరా నియోజవర్గ నాయకులు జూపల్లి రాము పుట్టినరోజు ను శనివారం ఘనంగా నిర్వహించారు మండలంలోని అభిమానులు జూపల్లి రాము కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు హైదరాబాదులో ఇన్కమ్ టాక్స్ కమిషనర్ స్వయంగా కేక్ కట్ చేసి రాముకు శుభాకాంక్షలు తెలిపారు ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ తాత మధు,మాజీ వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ లు రాముకు ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో రవికిరణ్ నాగేశ్వరావు అవినాష్ సేన నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ కరన్ సింగ్, శ్రీను నాయక్ ,జూపల్లి దుర్గాప్రసాద్ , పోలగాని సాయి, వంశీ పాల్గొన్నారు

## రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలి



**చర్ల,మహా:** మండల పరిధిలోని రాళ్లగూడెం గ్రామ సమీపంలోని మిర్చి తోటలను శనివారం బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కొండ కౌశిక్ రైతాంగ సమస్యలను ఉదేశించి మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా ఉన్న రైతాంగం మొత్తం ఆయా పంటలపై ఆరుగాలం కష్టం చేసి తినీ తినక... గంజి నీళ్లు తాగుతూ... మండుటెండల్లో గొడ్డు చాకిరి చేస్తూ లక్షల రూపాయలను వడ్డీలకు అప్పులుతెచ్చి వారి ప్రాణాలను పణంగా పెట్టి పంటలు పండిస్తూ ఉంటారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మిర్చి మరియు ఇతర పంటలు రైతు కళ్ళముందే ఎర్ర తెగుళ్లు, ఆకు రాలుట, బొల్లి వైరస్లు, కాయలు సైతం రాలిపోయి నేల పాలు అవుతుంటే ఆ రైతు పడే బాధ అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామల ప్రవీణ్, నక్కా సాంబయ్య,రైతులు బి,కొండయ్య, రమణ,సందీప్, జి, పెంటయ్య, , తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు 300 కేంద్రాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 మహా:** స్థానిక సంస్థల ఎన్నికల లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. మండలం లోని ఓటర్ల జాబితా ప్రక్రియ పనులను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామంతా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 18 ఎంపీటీసీలకు గాను 94 పోలింగ్ కేంద్రాలను, 32 గ్రామ పంచాయతీలకు 300 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీలకు మండల కేంద్రంలోని ఐదు ప్రభుత్వ కార్యాలయాలలో నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా పంచాయతీ పాలకవర్గాలకు నామినేషన్ల కు సంబంధించి 10 నామినేషన్ల కేంద్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలం లోని ఎంపీటీసీ, సర్పంచ్లకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో ఎన్నికల కు సంబంధించిన పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.



## ప్రభుత్వ ప్రకటన - ప్రజలకు ముసుగైన మోసం

2021 ఫిబ్రవరిలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కొత్త రేషన్ కార్డుల లాగిన్ నిలిచిపోయింది. నాలుగేళ్ల నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు జనవరి 26న కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ పునఃప్రారంభమవుతుందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మళ్లీ ఆశలు చిగురించాయి. మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామన్న ప్రకటనతో నిరుపేదలు దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆహార, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆకస్మికంగా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల్ని మీసేవ కేంద్రాల ద్వారా తీసుకోవద్దని కింది స్థాయి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మీసేవ నిర్వాహకులు అప్లికేషన్‌లను అంగీకరించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు.



# రేషన్ కార్డుల కలలపై నీళ్లు

### మీసేవ కేంద్రాల్లో నిలిచిన అప్లికేషన్ ప్రక్రియ

### సాంకేతిక సమస్యలతో ప్రజలు అవస్థలు

### పౌర సరఫరాల శాఖ క్లారిటీ ఇవ్వక పోవడంతో అనిశ్చితి

## సాంకేతిక సమస్యల ముసుగులో పేదలకు దెబ్బ

మీసేవ కేంద్రాలకు వెళ్లిన వేలాది మంది వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. “గతంలోనే మాకు రేషన్ కార్డు లేదని తేలింది. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఇస్తామని చెప్పింది. మీసేవకు వెళితే దరఖాస్తులు స్వీకరించడం లేదని అంటున్నారు. ఇక ఏం చేయాలి?” అని అనేక మంది ప్రశ్నిస్తున్నారు. సర్వర్ సమస్యలు, లాగిన్ సమస్యలు, అధికారుల స్పష్టత లేని నిర్ణయాలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. “ప్రభుత్వం ఇస్తామంటే నిజంగా ఇస్తుందా? లేక మరో హామీగానే మిగిలిపోతుందా?” అని అనేకమంది సందేహిస్తున్నారు.

### పౌర సరఫరాల శాఖ వివరణ లేక ప్రజల్లో ఆందోళన

ఈ వ్యవహారంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టత రాకపోవడం ప్రజల్లో ఆందోళనను పెంచుతోంది. “మీసేవా ద్వారా దరఖాస్తులు స్వీకరించమంటూ ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు అప్లికేషన్లను తీసుకోవడం లేదు. ప్రభుత్వం మాకు వాస్తవంగా ఏం చెబుతోంది?” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు ప్రజావాణి, ప్రజా పాలన అప్లికేషన్లపై కీలక సూచనలు త్వరలో జారీ చేస్తామని పేర్కొన్నప్పటికీ, దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యే తేదీపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

### ప్రభుత్వ నిర్ణయాలు - పేదల ఆకాంక్షలు తూట్లు

పేదలకు నిత్యావసర సరుకుల కోసం రేషన్ కార్డు ఎంతో అవసరం. ప్రభుత్వం ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయకపోతే, కార్డుల లేని కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నిజంగా ప్రజల సంక్షేమం కోరుకుంటే, స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. మీసేవ కేంద్రాల్లో ప్రజలను అలానే వదిలేయడం కంటే, సమస్యను పరిష్కరించి వారికి కార్డులు మంజూరు చేయడం అవసరం. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయాలన్నీ అమలులోనూ అదే స్థాయిలో ఉండాలి. లేదంటే, రేషన్ కార్డుల కోసం వేచిచూసే నిరుపేదల జీవితాల్లో మరింత నిరాశ నెలకొనే ప్రమాదం ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే క్లారిటీ ఇవ్వాలని, ప్రజలకు స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

**ఖమ్మం - మహా:** తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరుపై ప్రజలకు ఆశ చూపించింది. పేదల ఆకాంక్షలకు అక్షరరూపమిచ్చేలా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారిక ప్రకటన వెలువడింది. రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వేలాది కుటుంబాలు గుండెల్లో ఆశ వెలిగించుకుని మీసేవ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. కానీ వారికి ఎదురైన అనుభవం అనూహ్యమైనది. ప్రభుత్వ ప్రకటన ఒక వైపు, హంగామా మరోవైపు, కానీ ఆచరణలో ఎదురయ్యిందేమి? నిరాశ, నిస్పృహ, అవాంతరాలు మాత్రమే. మీసేవలో దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్ళిన వారికి ‘సైట్ ఓపెన్ కావడం లేదు’, ‘సర్వర్ డౌన్’ అనే సమాధానాలతో మళ్లీ గమనంలేని నిరీక్షణే మిగిలింది. అధికారుల అవ్యాఖ్యానాలు, అనిశ్చిత నిర్ణయాలు, ప్రకటనలు ఒకటి, నడుపుతున్న విధానం మరోటి అనే వాస్తవం మరోసారి ప్రజల ఎదుట నిలిచింది. ఇప్పటివరకు ప్రభుత్వ ప్రకటనలు విన్న వినికిడి ప్రజల చేతికి వచ్చేవరకు మారిపోతాయా? ప్రజా సమస్యలపై నిజమైన స్పందన ఉంటుందా? లేక పేదల ఆకాంక్షలు మళ్లీ హామీలుగానే మిగిలిపోతాయా? ఈ ప్రశ్నలకు సమాధానం ఇప్పుడే లభించకపోయినా, ప్రజల్లో పెరిగే అసంతృప్తికి ప్రభుత్వ యంత్రాంగం ఎప్పుడు గుణపాఠం నేర్చుకుంటుందో చూడాలి.

రేషన్ కార్డుల లేని వేలాది మంది నిరుపేద కుటుంబాలు కొత్తగా కార్డులు పొందేందుకు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 1.80 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా, అనేక సాంకేతిక సమస్యలు ప్రజలకు నిద్రలేని రాత్రులను మిగిల్చుతున్నాయి.

### రేషన్ కార్డుల కోసం పరితపిస్తున్న ప్రజలు

మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన వారికి నిరాశ తప్పడం లేదు. వెబ్‌సైట్ సరిగా పనిచేయకపోవడం, సర్వర్లు బిజీగా ఉండటం, అనేక మంది అప్లికేషన్‌ను సబ్మిట్ చేయలేకపోవడం వంటి ఇబ్బందులతో ప్రజలు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వాస్తవంగా అమలవుతున్నాయా? లేక మరొక రాజకీయం జరుగుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



# సార్..మీకు రుణపడి ఉంటాం

**జీళ్ళచెరువుకు రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి..**

**మంత్రి పొంగులేటి సన్మానించి,ధన్యవాదాలు తెలిపిన జీళ్ళచెరువు కాంగ్రెస్ నాయకులు**

**కూసుమంచి, ఫిబ్రవరి 8, మహా:** మాపై ప్రేమతో, అభిమానంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అడగ్గానే కాదన కుండా ఒక్క జీళ్ళచెరువు గ్రామానికి రూ. 5.30 కోట్ల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మేమంతా రుణపడి ఉంటామని జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గడిచిన పదేళ్ళలో భక్తులు పడుతున్న ఇబ్బందులను చెప్పగానే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్న తిరుపతిగా పేరుగాంచిన దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని, మీ రుణం మర్చి పోలేనిదని తెలిపారు. ఈమేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ మంత్రిని కలిశారు. చిన్న తిరుపతిగా పేరు గాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి ధన్య వాదాలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. తమరికి రుణపడి ఉంటామని, మా గ్రామం పై మరింత తమరి ఆశీస్సులు ఉండాలని, ఈ ఐదేళ్ళలో మా ఊరి రూపు రేఖలు మారిపోతాయనే నమ్మకం మాకు ఉందని అన్నారు. జీళ్ళచెరువు– మునిగేపల్లి వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని మంత్రిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మంజూరు చేస్తానని హామినిచ్చారు.

## ఆదర్శ కమ్యునిస్టు దొబ్బల మురళి



**ఫిబ్రవరి 8. (మహా):** సీపీఐ సీనియర్ నాయకులు రాఘవాపురం గ్రామానికి చెందిన దొబ్బల మురళి రోడ్డు ప్రమాదంలో గురువారం రాత్రి మృతిచెంచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పార్టీ రాష్ట్ర నమితి నభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండవర్తి గోవిందరావు రాఘవాపురం చేరుకొని మురళీ మృత దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ నందర్భంగా వారు మాట్లాడుతూ మురళి బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. కొదుమూరు, రాఘవాపురం గ్రామాల్లో శాఖ పునః నిర్మాణంలో మురళి పాత్ర ఎనలేనిదన్నారు. మురళి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

## ఢిల్లీ తీర్పే... తెలంగాణలో వస్తుంది



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీరే... తెలంగాణలో కూడ వస్తుందని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. ఢిల్లీ లో బీజేపీ ఘన విజయం సాధించటం తో శనివారం మండల కేంద్రంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని పేర్కొన్నారు. దేశ రాజధానిలో ఢిల్లీ తీర్పు దేశ ప్రగతి కి మలుపు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడ బీజేపీ ఘన విజయం సాధించేలా కార్యచరణ నుఏ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, గోవిందరావు, షేక్ షర్ఫుద్దీన్, సయ్యద్ మెహినుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, కళ్యాణం నాగేశ్వరరావు, –కొండా హర్ష, గెల్లా సాయి. కంటు లక్ష్మీనారాయణ, కొండలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 మహా:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లోని విజయవాడ పట్టణం కు చెందిన షేక్ రజాక్ (35) అనే యువకుడు హైద్రాబాద్ వెళ్లి బైక్ పై ఇంటికి తిరిగి ప్రయాణమయ్యారు. కాగా వయా ఖమ్మం నుంచి కోదాడ మీదుగా విజయవాడ వెళ్తున్నారు. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం సమీపం లోని శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుంచి పడ్డాడు. అదే సమయంలో నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనం వస్తుండుగా.... ప్రమాదంను గమనించి బాధితుడు ను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకొచ్చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు సోదరుడు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహం ను విజయవాడ కు తీసుకెళ్లారు.

## మానవత్వం చాటుకున్న బుర్రా మమత



**కూసుమంచి, ఫిబ్రవరి 8, మహా:** ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురైన గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పనిచేసిన వీరబాబుకు తురకగూడెం గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బుర్రా మమత తన వంతుగా వీరబాబు కుటుంబానికి వైద్యఖర్చుల నిమిత్తం ఐదువేల 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ నగదును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా వీరబాబు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు మమతని అభినందించడం జరిగింది,సహాయం చేయడంలో ముందుంటుందని మరోసారి నిరూపించారు, ఈ సందర్భంగా వీరబాబు కుటుంబ సభ్యులు మమతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, బారి వీరభద్రం, చుండు వీరారెడ్డి, మునిగంటి రాములు తదితరులు పాల్గొన్నారు

## కొరకట్వాడు పాఠశాలలో బాలమేళా



**చర్ల, మహా:** చర్ల మండలం కుదునూరు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కొరకట్వాడు పాఠశాలలో శనివారం బాలమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే బోధనోపకరణ ల ప్రదర్శన, చదవడం, రాయడం వివిధ కృత్యముల నిర్వహణ ఆకర్షణీయంగా జరిగింది. వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు,ఈ సందర్భంగా రెండో జత స్కూల్ యూనిఫాం ను గ్రామ పెద్ద మూకయ్య చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమానికి మామిడిగూడెం పాఠశాల ఉపాధ్యాయులు సర్వేశ్వరరావు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.ప్రధానోపాధ్యాయులు బస్వోజు వెంకటేశ్వర్లు విద్యార్థుల హాజరు పెరిగే విధంగా తల్లి దండ్రులు సహకరించాలని కోరారు.

## మంత్రికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 మహా:** కూసుమంచి మండలం జీళ్లచెరువు లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో జరిగే బ్రహ్మోత్సవాల అహ్వాన పత్రిక ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శనివారం అందించారు. క్యాంపు కార్యాలయం లో నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన చెరువు సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చెరువు స్వర్ణ, కుమారుడు, కోడలు సంధీప్రోవు, సాయి నిశ్చల లు నిర్వహించే అన్నదాన కార్యక్రమం, స్వామి వారికి వస్త్రాల సమర్పణ, దీక్షా వస్త్రములు అందించనున్న సందర్భంగా మంత్రి ని కార్యక్రమంకు హజరు కావాలని కోరారు. ఈ నెల 8 నుంచి 13 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు భద్రయ్య, కుక్కల హనుమంతరావు, కొండబాల రాంబాబు, రాయపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 మహా:** ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి అని ఎఐటియుసి ఖమ్మం జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు పేర్కొన్నారు. ఎఐ టియుసి అధ్వర్యంలో శనివారం నేల కొండపల్లి కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కు షరతులతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..... నెలలు గడుస్తున్నా తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఏడు నెలలా నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులందరూ పేద కుటుంబాలకు సంబంధించిన కార్మికులు ఉన్నందున జీతాలు రాకపోవడంతో కుటుంబాల నిర్వహణ భారంగా మారాయని అన్నారు. ఏఐటియూసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, ఆసుపత్రి కార్మికులు విరలాల్,కమల, సాయి,సైదా,అనిత,వీరా కూమరి,సూజాత, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్షిప్‌లో కాకర్లపల్లి విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి, ఫిబ్రవరి 8: మహా:** జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు సత్తుపల్లి మండలం కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగిం చారు. ఖమ్మం జిల్లాలో మొత్తం100 మం ది విద్యార్థులను ఈ ఉపకార వేతనానికి ఎంపిక చేయగా వారిలో సత్తుపల్లి మండలానికి చెందిన వారు 33 మంది ఎంపికయ్యారు. అత్యధిక సంఖ్యలో ఉపకార వేతనానికి ఎంపిక అయిన జాబితాలో జిల్లాలో సత్తుపల్లి మండలానికి ప్రథమ స్థానం దక్కింది. ప్రతి సంవత్సరం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు కాకర్లపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. శుక్రవారం ఈ ఫలితాలు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 4 సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ .12 వేల చొప్పున స్కాలర్షిప్ అందజేస్తారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 8, మహా:** ఆరోగ్యం పట్ల ప్రజలు శ్రద్ధవహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతు న్నాయని దాని వల్ల అనారోగ్యాల భారీనప<sup></sup>డుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని టిడిపి ఆఫీస్ పక్కన గల సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో గ్రామ భారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆర్గానిక్ మేళాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.





# నాణ్యతకు నమ్మకానికి చిరునామా

# లలితా జూవెల్లరీ

## ఖమ్మంలో లలితా జువెల్లరీ 60వ బ్రాంచ్ గ్రాండ్ ఓపెనింగ్

**తయారీధరకే నగలు - వినియోగదారులకు లాభం** | **దక్షిణాదిలో విస్తరిస్తున్న లలితా బ్రాండ్** | **తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ**

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 8, మహా:** ఖమ్మం నగరంలో లలితా జువెల్లరీ 60వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ లలితా జువెల్లరీ నాణ్యతకు, నమ్మకానికి మారుపేరుగా నిలుస్తోందని ప్రశంసించారు. దక్షిణ భారతదేశంలో 41 ఏళ్ళుగా విశ్వసనీయమైన సేవలు అందిస్తూ, వినియోగదారులకు అనుకూలమైన ధరలతో బంగారు, వజ్రాభరణాలను అందిస్తున్న లలితా జ్యూవెల్లరీ మరింత విస్తరించడం అభినందనీయమన్నారు.

### తయారీధరకే నగలు - వినియోగదారులకు లాభం

వినియోగదారులకు అనుకూలమైన ధరలతో నగలను అందించడమే తమ లక్ష్యమని లలితా జువెల్లరీ అధినేత కిరణ్ కుమార్ తెలిపారు. తయారీధరకే బంగారు, వజ్రాభరణాలను అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలు తమ కష్టార్జితాన్ని ఆదా చేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేకంగా మార్కెట్లో లభించని 'బంగారు నగల కొనుగోలు పథకం'ను ప్రారంభోత్సవ సందర్భంగా ప్రవేశపెట్టారు.

### దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరణ లక్ష్యం

వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, కడప, ఒంగోలు, కర్నూలు, నిజామాబాద్, వరంగల్, మిర్యాలగూడ, హైదరాబాద్ కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్‌నగర్, చందానగర్, సుచిత్రా సర్కిల్ సహా పలు ప్రాంతాల్లో తమ షోరూమ్‌లు ప్రజల విశేష ఆదరణ పొందాయని, దక్షిణ భారతదేశం మొత్తం తమ సేవలను విస్తరించేందుకు కృషి చేస్తున్నామని కిరణ్ కుమార్ వివరించారు.

### వెల్లివిరిసిన ప్రారంభోత్సవ వేడుకలు

షోరూమ్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి ప్రారంభించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. షోరూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహారా తదితరులు పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. లలితా జువెల్లరీ ఖమ్మం నగరంలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించడంతో స్థానికులకు అధిక నాణ్యత కలిగిన నగలను తక్కువ ధరలో పొందే అవకాశం ఏర్పడిందని మంత్రులు తెలిపారు. వినియోగదారుల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకుంటూ, లలితా జ్యూవెల్లరీ తన విశ్వసనీయతను కొనసాగిస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

## వైరా బస్టాండ్ గేట్ల మూసివేతపై అఖిలపక్ష నిరసన

**వైరా, ఫిబ్రవరి 8, మహా:** వైరా ఆర్టీసీ బస్టాండ్ వెనక రెండు ప్రధాన గేట్ల మూసివేతకు వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ నాయకులు, ప్రయాణికులు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. సోమవారం నిర్వహించిన ఈ ఆందోళనలో సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్ నేతలు పాల్గొని గేట్ల మూసివేతను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటైన నాటి నుంచి నాలుగు వైపులా రహదారులు ఉండగా, వాటిలో రెండు ప్రధాన గేట్లను మూసివేయడం వల్ల మదిర రోడ్డులో రింగ్ రోడ్ సెంటర్ వద్ద ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిందని నాయకులు తెలిపారు. రద్దీ పెరిగిన కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రయాణిక్కులకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యస్‌బిఐటి విద్యార్థులు



**ఖమ్మం సిటీ ,ఫిబ్రవరి 8 , మహా:** రాష్ట్ర స్థాయి డిప్లోమా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఫిబ్రవరీ 11 మరియు 12 తారీఖులలో హైదరాబాద్లోని రామంతాపూర్లో జరుగబోయే పోటీలకు తమ కళాశాల జట్టు ఎంపిక కావడం గర్వనీయమని వారు తెలిపారు. గత నెల కొత్తగూడెం రుద్రంపూర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 6 జట్లు పాల్గొనగా తమ కళాశాల జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోయే విద్యార్థులు విజయం సాధించి ఖమ్మం జిల్లా కీర్తిని చాటాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
9-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# గ్రామస్తుల ఆగ్రహానికి బలైన రేషన్ డీలర్

## బియ్యం అక్రమ పంపిణీపై నిరసనతో తాళం వేసిన ప్రజలు

### సివిల్ సప్లై విభాగం విచారణలో అక్రమాలు బహిర్గతం

### రేషన్ షాపుల్లో భారీ స్టాక్ లోపాలు బయటపడిన వివాదం

### డీలర్ పై కేసులు నమోదు – తాత్కాలికంగా కొత్త బాధ్యతలు

**కామేపల్లి , ఫిబ్రవరి 8 , మహా:** మండలంలోని బండిపాడు గ్రామ రేషన్ షాప్‌లో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. రేషన్ డీలర్ కుమారుడు నరేందర్ అక్రమంగా బియ్యం మార్కెట్‌కి తరలిస్తున్నాడన్న ఆరోపణలతో గ్రామస్తులు ఆగ్రహించారు. నిరసనగా రేషన్ షాప్‌కు తాళం వేశారు. సరైన విధంగా రేషన్ పంపిణీ జరగడం లేదని, రెండు మూడు రోజులపాటు షాప్ తెరుచుకోకుండా ప్రజలు అవస్థలు పడుతు న్నారని స్థానికులు ఆరోపించారు. వెంటనే అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు.

#### అక్రమాలపై అధికారుల దర్యాప్తు

ప్రమాద ఘట్టం అనంతరం రెవిన్యూ అధికారులు, సివిల్ సప్లై శాఖ బండిపాడు, బర్లగూడెం రేషన్ షాపులను తనిఖీ చేశారు. విచారణలో రేషన్ బియ్యం స్టాక్స్‌లో భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. బండిపాడు షాప్‌లో 21.05 క్వింటాళ్లు ఉండాల్సి ఉండగా, కేవలం 4 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు తేలింది. బర్లగూడెం రేషన్ షాప్‌లో 51.25 క్వింటాళ్లు ఉండాల్సి ఉండగా, కేవలం 13.00 క్వింటాళ్లు మాత్రమే లభ్యమయ్యాయి. మొత్తం 55.30 క్వింటాళ్ల రేషన్ బియ్యం కనపడకుండా పోయిందని సివిల్ సప్లై అధికారులు వెల్లడించారు.

#### డీలర్‌పై కేసులు - తాత్కాలిక చర్యలు

దర్యాప్తు అనంతరం బర్లగూడెం గ్రామానికి చెందిన డీలర్ లక్ష్మణ్ పై రెండు 6ఏ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం తహసిల్దార్ సూచనల మేరకు షాప్ స్టాక్‌ను స్వాధీనం చేసుకుని, తాత్కాలికంగా బర్లగూడెం డీలర్ వినయ్ కుమార్‌కు బాధ్యత అప్పగించారు. ఈ విషయాన్ని అధికారిక ప్రకటన ద్వారా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ పవన్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలిముద్ర పద్ధతిలో రేషన్ పంపిణీని అమలు చేస్తున్నప్పటికీ, కొన్ని రేషన్ డీలర్లు కొత్త కొత్త మార్గాల్లో అక్రమ దందాలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## బదిలీ అయిన ఎంఈఓ వెంకటేశ్వర్ల సేవలకు ఘన సన్మానం

**కామేపల్లి ఫిబ్రవరి 8 ( మహా):** మండల విద్యాశాఖ అధికారిగా సుమారు రెండు ఏళ్ల పాటు అర్ధవంతమైన బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోవింద్ రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కొత్తపల్లి ని సన్మానించి వారి సేవలను కొనియాడారు.అదే విధంగా ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టి విద్యాభివృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గుగులోత్ వెంకట్ ను కూడా ఘనంగా సన్మానించారు. మండల నోడల్ ఆఫీసర్, గోవింద్రాల హై స్కూల్ హెచ్ఎం బి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు, సన్మానోత్సవ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎన్ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమగ్ర విద్యాభివృద్ధికి, సమాజ అభ్యున్నతికి, ముఖ్యంగా ఎస్ఎస్సి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవాలని అన్నారు. చేసే పనిని బట్టే సమాజంలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్ ఎంఈఓ లు, ఎం ఎన్ ఓ పై ప్రత్యేక కవితలు రాసి ఆలపించి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి, కోటేశ్వరరావు రమేష్ నిర్మల జిల్లా నాయకులు కొండి కుమారస్వామి తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## పట్టుబడ్డ ద్విచక్ర వాహనాల నిందుతుడు

**ఖమ్మం క్రైమ్, ఫిబ్రవరి 8, మహా:** నగరంలోని ఖమ్మం జమ్మిబండ వద్ద ఖమ్మం వన్ టౌన్ పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించిన ఖమ్మం రిక్కా బజార్ హోజరయ్య కాలనీ కు చెందిన పాలడుగు విజయ్, వయస్సు:32 సం.,ను విచారించగా ఇటీవల ఖమ్మం స్టేషన్ రోడ్ నందు గల క్రిష్టల్ బార్ సమీపంలో మోటార్ సైకిల్ ను దొంగిలించినట్లు అంగీకరించాడని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. నిందు తుడిని అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## నిధులు ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెల్పిన గ్రామస్తులు

**కారేపల్లి, ఫిబ్రవరి 8, మహా:** కారేపల్లి మండలం భాగ్యనగరం తండాపోలంపల్లి, సోలార్‌ప్లాంట్ వరకు 2 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ. 1.70కోట్లు మంజూరు చేయటం పట్ల ఆగ్రామాల గ్రామస్తులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. యుజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షనాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి శాలువతో సన్మానిం చారు. ఎన్నో ఏండ్లు ఈ గ్రామాల మధ్య గల రోడ్డు కంకరతేలి, గుంతలు పడి రైతులు, గ్రామస్తులు ఈ రహదారిపై నడకకు ఇబ్బందిగా మారింది. ఎన్నో విన్నపాలు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టితేవటమే తడువుగా వెంటనే బీటీకి నిధులు మంజూరు చేశారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.